# ఒక కథలో ★ ★ మూడు సంగతులు

ఈ కథ ఒకడు చెప్పగా నేను విన్నాది.

దీని నిజా నిజాలు అరసేకన్న ఈ రోజుల్లో ప్రయాణం చేసేవాళ్ళ హడావిడి రైలుబండ్లి ఆలస్యాలు అవీ ఎలా వుంటాయో ఆలోచించడం ఉత్తమం. అయినా కథ చెప్పినవాడు ఒక 'కప్పు' 'కాఫీ'కోసం చెప్పినా చెప్పవచ్చు, వినేవాడు విస్తుపోతూ ఇష్టించేటప్పుడు, 'కప్పు' 'కాఫీ' కోసం చెప్పినా కథ కథే. అంతలో అందర్నీ కదిపి పారేస్తుంది అనుకోండి!

మొదట్లోనే హంసపాదు! ఆమె ఏ కులంరా అంటే చెప్పలేకపోయినాడు. కాని ఏ కులం అయితేం ఏ మతం అయితేం చూచిన పరిస్థితి ఎవళ్లైనా సతిమతం గావిస్తుందన్నాడు. బురకాలో కప్పడివుండి పట్టాలమీద పడుకునివుందట తలెట్టుకుని. చచ్చిపోదామనే ఆమె వూహా అనుకొంటాను, ఏ రైలు క్రిందైనాసరే పడి. అయితే ఎంగుకంతి యిది ఆమెకు కలగాలో ఇప్పటికీ తన కనూహ్యమన్నాడు కథకుడు కథకునికే అనూహ్యమైనప్పుడు మనకు ఊహించడానికి సాధ్యమాతుందా?

అయితే బురకా శరీరాన్నే కప్పివుంచింది కాని మెడను తలకట్టును కప్పివుంచలేదు. ఆ రెండూ చూస్తే ఒకటె బంగారు ఛాయ రెండోది నల్లని రాతునిబొగ్గు ఛాయ. మెడ క్రిందయి తలకట్టు పైనపడంచేత పై వర్ణందే పైచెయ్యి అయి కదులుతూవున్నట్టుంది. ఏంచేతా? రైలు 'జనతా' మదరాసునుంచి బెజవాడ వస్తూవుంది, దడదడా గణగణా. పట్టాలమీద చెవులాంతే చప్పుడవుతూవుంది. గాలి కల్లల్లాటే పదారాలు చలనంగంటూ వున్నాయి.

> "ఇద్దరు మనస్తత్వ శాస్త్రజ్ఞులు ఒక సభలో కలుసుకున్నారు. ఒకడు "ఏమండోయ్, కులాసాగా ఉన్నారా?" అని అడిగాడు.
>
> రెండోవాడు తలఊపి ఆలోచించసాగాడు అత డది ఎందుకడిగిఉంటాడా అని.

ఆమె తలకట్టు అంతో యింతో వదులవుతూవుండడాన్ని బట్టి మెడకూడా కనిపిస్తోంది.

మరి రైలు వెళ్ళడమే తరువాయి ఆమె మరణించడానికి. అయితే భగవంతుడిలా 'డ్రైవరు' కనుకొన్నాట్ట ఎదర ఒక వ్యక్తి పడివున్నదని, చటక్కున సేమనులేని చోటు అదైనా వేగం తగ్గించి, బ్రేక్ వేసి, ఆమె లేచేటట్టు చేశాట్ట! ఆమె మాట్లాడకుండా బురకాతో, తాను బొందిలీవో బూబావో తెలియకుండా, పలాయనం కాజొచ్చిందట! డ్రైవరు వెనకాల ఆమె ముందు ఆ పత్రమీద ఒక కొంతమేర గడచన్నారట! ఈ "జనతా" 'జనతా' ఇల్లాగే వుంటట! ఈ జనం ఇల్లాగే వుండిపోయారట! ఆ విడ్డూరం చూస్తూ కొన్ని గంటలు! ఎంత దూరమని పరుగెడతాడు డ్రైవరు? పిల్ల అడివి లేడిలాగు చూపులూ అదీ, గాలి

> "అమ్మా! ఎప్పుడూ నన్ను వంట చెయ్యనియ్యవు. ఇవ్వాళ నేను చేస్తాను, చూడు."
>
> "వద్దు వద్దు తల్లీ! అసలే కూరల ధరలూ అవీ మండిపోతున్నాయి. కాస్త ధరలుతగ్గాక వంట మొదలుపెడుదువు గానిలే."

గంటకు ఏభై-ఎనభై మైళ్ళ "స్పీడ్"న పోతూ వుండట. బండీ ఎంత వేగంగా వెడుతూ వుందంటే అంత వేగంగా వెడుతూవుందట!, మరి దారి, గోదారి తెలియకుండా! పట్టా ఒక్కటి తప్పిస్తే "హరోహరి" అందరూ పోయింట్టే, సర్వనాశనమైనట్టే!

అయితే, పట్టాలు, సిగ్నల్సు, లైను క్లియర్లు, ఇవిమాత్రం చూసుకుంటూ వేగం లేడిలాగు పరుగెడుతూందట! పైనిగల బురకా ఏకరూపాన్ని కనిపించేలా! చూపులకు తెరచాపెత్తుకు రంయి రంయి పోయే నావలాగ కనిపించిందట! డ్రైవరిక తలమలేక ఒగురుస్తూ వెనుమళ్ళాట్ట! కథ చెప్పేవాడు ఒగిర్చాడు ఆ ఘట్టంరా! అయితే కథ చెప్పేవాడు ఒకటి కనిపెట్టినట్టనిపిస్తుంది. పిల్లకే యిరవైయేళ్లో యుంటాయని, ఎందుకు ఆ వయస్సులో పట్టాలమీద పడుకుందో అని సందేహంట అందరికీని. ఆ సందేహం అలా వుండగానే 'బెజవాడ' స్టేషన్ వచ్చేసిందట.

మరి ఇటు అటూ చూడకుండా కథకుడు ఆ రోజునే అక్కడవున్న '9 డౌను' ఎక్కి నిడదవోలుదాకా వచ్చాట్ట! నిడదవోలుదాకానే వచ్చావేమి అని అంటే దానికో పెద్దగాథ చెప్పాడు. 9 డౌను ఆపొద్దు ఆలస్యమై రేటు ఎంతమాత్రం గమనించకుండా సరిసమానంగా నున్నగా పట్టాలమ్మట నడుస్తూ వుండేమో ఆ నడుస్తూవున్న బండిని "ధడేల్"మని ఒక నల్లని బొబ్బిలిగేదె తాకుకుంది. తాకుకోవడమేమిటి గేదె రెండుముక్కలైపోవడమేమిటి! రెండు ముక్కలైపోవడమేమిటి, మాంసం నెత్తురు కండకండలుగా, ముండిగముండిగలుగా పడిపోవడమేమిటి! గేదె చనిపోవడమేమిటి? రైలు కంత వేగం వుంటుందా అనిపించిందట ఆపొద్దు! మరి ఆ దృశ్యం చూస్తూ కళ్లు తిరిగినట్టై మన కథకుడు నిడదవోలుస్టేషనులో దిగిపోయాట్ట! గేదె నెత్తురుచిమ్మిన ఎంజిన్ పైభాగము, లోపల ఎంజిన్‌పాయి మంటలు ఒకేచాయనున్నాయిఅన్నాడు. ఆ ఆడదానిమృత్యువు ఈ ఆడగేదెకు వచ్చిందికాబోలు అని ఒక పెద్దనిట్టూర్పు విడిచాడు కథకుడు! అయితే మనుష్యులకు రావలసిన మృత్యువు జంతువులకు, జంతువులకు రావలసిన మృత్యువు మనుష్యులకు రావడంకూడా వుందా అని విసే మేము అడిగాము. యముడు దున్నపోతువాహనంమీద ప్రయాణం చేస్తున్నాన్నాళ్లు పసుప్రాయుడే అనుకోండి అన్నాడు ఆ కథకుడు అంటూ మరో

**కవికొండల వేంకటరావు**

# ★ ఒక కథలో మూడుసంగతులు ★

గాథలో పడ్డాడు.
ఆడగేదెలు గాక మగగేదెలు ఇక వస్తా
యేమో అని, విన్నదానికన్న విడ్డూరపు
స్మృతి ఏమి వుంటుందో అని మేమంతా
ఆలకించేం! మేమున్నూ అతనున్నూ వైన
పురంప్యాసెంజర్లో ఆహార్దేఎక్కి కొవ్వూరు
నుండి రాజమండ్రి పోతున్నాము ఆసాయం
కాలమే. ఈ పైనిచెప్పిన గాథలన్నీ
అబండిలో ఆహార్దే అతగాడు ప్రసంగాణం
చేస్తూ వినిపించాడు. మఱి మూడోవిడ్డూరం
పూర్తిఅయేసరికి రాజమండ్రి పెద్దస్టేషను
చేరుకున్నాం. ఆ స్టేషను ప్లాటుఫారమ్మీద
కాబోలు కథకు దాపళంగా, వేళరాత్రి
ఎనిమిదైనా ఒకకప్పు కాఫీ తాగాడు. మే
మంతా కలిసి ఇప్పించాం అన్నా తప్పులే.
అంతె తమాషాగావుందికథ ముగింపు! ఆలాం
టిది నిజంగా జరిగివుంటుందా అని అనిపిం
చింది. అయితే నిజమేకావచ్చు. అంత చేటు
కక్కుర్తి మనుష్యు లుండవచ్చు! వింటా
రుగా! వింటే మీకే తెలుస్తుంది ఎలాంటివా
ళ్లీలోకంలో వుంటారో!

ఒక - పెద్ద హేండ్ - బ్యాగ్ - ఆ చేతి
సంచీ పుచ్చుకుని గబగబా ఒకయిల్లాలు,
ఇక బండీ కదులుతుంది అనగా, ఎక్కే
సిందట! ఎక్కేసీ ఎక్కేయడంలో ఆమె
తన హేండ్ - బ్యాగును ఆపైని బల్లమీద
ఉంచబోయిందట. ఆక్రిందనే కూర్చున్న ఒక
సంగీతవేత్త తనవీణవుంది అక్కడదానిమీద
గాని ఆబ్యాగ్ పెట్టేవుకనుకఅన్నాట్ట! ఆమె
అంతకన్న భద్రమైన పదార్థం తన
బ్యాగ్లో వుందంటూ అక్కడే పెట్టిం
దట, ఆ వీణమీదే తీగ లూగేలా! వెంటనే
ఆ బ్యాగును ఆ సంగీత సరసుడు తీసి కిటికీ
లోంచి ప్లాట్ ఫారమ్ మీదికి గిరాటు వేసి
వాట్ట! ఇంకా బ్యాగ్ ప్లాటు ఫారమ్మీద
పడిందో లేదో బండి కదిలిందిట! ఇంకే
ముంది ఈమె బండిల్లో, లబో దిబో, మన
సాగింది! ప్లాట్ ఫారమ్మీది బ్యాగ్ విచ్చివడి
అందులోంచి ఒక అయిదేళ్ల కుర్రా డీవల
పడ్డాట్ట గంతువేసి. ప్లాట్ ఫారమ్ ప్లాట్
ఫారమ్ పక్కన నవ్వుందట! ఈమె చాగల్లు
దాకా ఒకే లబోయి దిబోయి. అక్కడగాని
డ్రైవరు బండి ఆపలేదట! అదాకా ఆమె
గొలుసు కూడా లాగనే లేదట!

ఈలా చెబుతూవుంటే మే మడిగాం —
ఏ మయ్యాడు ఆ కుఱ్ఱవాడు, ఏమైంది
ఆ బ్యాగ్! ఆమె ఏమైంది? అని మా
ప్రశ్నలకు జవాబు చెప్పలే కథకుడు. కుఱ్ఱ
వాడికి అర టిక్కెట్టు వసూలు చేస్తారు కదా
అని హేండు బ్యాగులో దాచేసింది తన
చిన్నవాణ్ణి కాని ఆ మగవాడున్నాడే
ఆ బండిలో కూర్చున్న వైణికుడు ఆ కాస్త
బయలు పెట్టేశాడు అన్నాడు. హేండ్
బ్యాంగ్లో పిల్లాణ్ణి దాచడమేమిటి? హేండు
బ్యాగ్కు సద్యో గర్భమైందన్నాం మేం!
మేమన్న మాటకు ఒకటే నవ్వు ఆ కథకుడు!

కథ కంచికి వెళ్లింది మేం మా యింటికి
సురక్షితంగా చేరుకున్నాం! ★


## గొంతులో కొర

...దగ్గుకు మొదటి లక్షణము... ఐలుబలు
పాపిష్టి దగ్గులోకి దించును...దగ్గు ముదిరి శ్వాస
కోశ వ్యాధులకు దారి తీయును...ఇవి యిం
కనూ ప్రమాదకరమగు గుండె జబ్బులను కలుగ
జేయగలవు. వారముల కొలది మంచ
మెక్కి, డాక్టరు చికిత్సపొందుచూ, వారముల
కొలది పనికి వెళ్లలేని స్థితి కలుగును.
ఇదంతా గూడా గొంతులో కొరతోనే ప్రారంభ
మైనది. ఆపుము! దగ్గులకు పెర్టుసిన్ టెష్నర్
చేసే పని ఇదే...కోరింత దగ్గులతో సహా,
అన్ని దగ్గులను ఆపును. ఇది క్షేమకర
మైనది. ఇది గుణమువిచ్చును. పెద్దవారు
వాడవచ్చును. పిల్లలకు వాడవచ్చును.
వృద్ధులు గూడా వాడవచ్చును.

కొనుడు
పెర్టుసిన్
"టెష్నర్"



అందరు కెమిస్టుల వద్దను లభించును

ఇండియాలో తయారుచేయువారు
ఇన్ఫా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1041, బొంబాయి.
దిగువ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము
ఎటెఫా లిమిటెడ్, షాన్ లీచ్టెన్స్టెయిన్
స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెరిటరీ

ILY-11 TEL